# రామంజాపూర్ సామాజిక పరిస్థితులపై సరోజినీ నాయుడు మహావిద్యాలయ సర్వే.

శంషాబాద్. అక్టోబర్ 21. ప్రజాసాక్షి. .



శంషాబాద్ మండలంలోని రామాంజపూర్ గ్రామంలో సరోజినీ నాయుడు వనిత ఫార్మసీ మహావిద్యాలయ (తార్నాక సికింద్రాబాద్ )కాలేజ్ విద్యార్థుల బృందం సోమవారం ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు . పద్నాలుగు మంది విద్యార్థులు ముగ్గురు ఉపాధ్యాయులు. మరో ఇద్దరు నాన్ టీచింగ్ స్టాఫ్ కలిసి రామంజపురంలోని యువకులతో కలిసి స్థానిక ప్రజల స్థితిగతులపై. వ్యవసాయ విధానాలపై. వారికి అందుతున్న మౌలిక సదుపాయాలపై వివరాలు సేకరించారు. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ ఉన్నత్ భారత్ అభియాన్ సెంట్రల్ గవర్నమెంట్ స్కీం నుంచి హౌస్ హెూల్డ్ సర్వే నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నాగరాజ్. స్థానిక నాయకుడు పుంజాల మహేష్ కుమార్. వడ్ల అనిల్. గొల్లపల్లి శ్రీశైలం. లోకేష్ అభినయ్ తదితరులు పాల్గొన్నారు



నమస్తే తెలంగాణ

# ఇంటింటి సర్వే..



సరోజినీ నాయుడు వనిత ఫార్మసీ మహావిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులు సోమవారం రామంజాపూర్‌లో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఉన్నత్ భారత్ అభియాన్ పథకం ఆధ్వర్యంలో కుటుంబ వివరాలు సేకరించామన్నారు. అభివృద్ధి అంశాలను ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. వ్యవసాయ ఆధారిత గ్రామం కావడంతో మౌలిక సదుపాయల కల్పన, యువతకు ఉపాధి కల్పించే విధంగా పథకాలు ప్రవేశ పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని చెప్పారు. సర్వేలో పంచాయతీ కార్యదర్శి నాగరాజ్ పాల్గొన్నారు.

- శంషాబాద్ రూరల్

22/10/2024 | Hyderabad | Page : 9
Source : https://epaper.ntnews.com/

సాక్షి

# రామంజాపూర్‌లో కుటుంబ సమగ్ర సర్వే



సర్వే నిర్వహిస్తున్న బృందం

శంషాబాద్ రూరల్: మండలంలోని రామంజాపూర్‌లో సోమవారం ఫార్మసీ మహావిద్యాలయం బృందం హౌస్ హోల్డ్ సర్వే చేపట్టింది. నగరంలోని సరోజినీ నాయుడు వనిత ఫార్మసీ విద్యాలయ విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించారు. భారత్ అభియాన్ పథకంలో భాగంగా ఈ సర్వే నిర్వహించారు. స్థానిక సమస్యలు, కుటుంబ సమగ్ర వివరాలు సేకరించారు. ఈ సర్వే ఆధారంగా గ్రామాభివృద్ధికి ప్రణాళిక రూపొందించేందుకు వీలు కలుగుతుందని వారు తెలిపారు. సర్వేకు సహకరించిన స్థానికులు మహేష్‌కుమార్, అనిల్, శ్రీశైలం, లోకేష్, అభినయ్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

22/10/2024 | Hyderabad(Rajendranagar) | Page : 11
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# రామాంజపూర్‌లో ఉన్నత్ భారత్ అభియాన్ స్కీం సర్వే



ర్యాలీ నిర్వహిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

శంషాబాద్, న్యూస్‌టుడే: ఉన్నత్ భారత్ అభియాన్ పథకంలో భాగంగా సరోజిని నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సోమవారం శంషాబాద్ మండలం రామాంజపూర్‌లో సర్వే చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఫ్లెక్సీల రూపంలో ప్రదర్శిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యుల వివరాలను పక్కాగా నమోదు చేశారు. గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రం, పశువుల ఆసుపత్రి లేక ఇబ్బందులు పడుతున్నామని పుంజాల మహేశ్, అనిల్, శ్రీశైలం వారికి తెలిపారు.

Date : 22/10/2024 EditionName : TELANGANA ( HYDERABAD ) PageNo : 04

NEWS

ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక



రామంజపూర్‌లో సర్వే నిర్వహిస్తున్న కేంద్ర బృందం

# గ్రామీణ ప్రజల ఉన్నతికై సర్వే

## ఉన్నత్ భారత్ అభియాన్ కేంద్ర ప్రభుత్వ పథకం
## ఇంటింటికి సర్వే చేసిన బృందం

శంషాబాద్, అక్టోబర్ 21(ప్రభాత ఉదయం): మండలంలోని రామంజాపూర్ గ్రామంలో సోమవారం రోజున సరోజినీ నాయుడు వనిత ఫార్మసీ మహావిద్యాలయ (తార్నాక సికింద్రాబాద్)కాలేజ్ బృందం సందర్శించింది. విద్యాలయ ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ ఉద్యోగులు, విద్యార్థులు కలిసి మన గ్రామ యువకులతో గ్రామలో అండర్ సెంట్రల్ గవర్నమెంట్ స్కీం ఉన్నత్ భారత్ అభియాన్ సెంట్రల్ గవర్నమెంట్ స్కీం నుంచి హౌస్ హెల్త్ సర్వే నిర్వహించారు. ఈ హౌస్ హెల్త్ సర్వేలో ప్రతి ఇంటింటికి వెళ్లి వాళ్ళ ప్రాబ్లమ్స్ ఫ్యామిలీ డీటెయిల్స్ కంప్లీట్ హౌస్ హెల్త్ డిటేల్స్ అన్నది తీసుకున్నాం. సో ఇది తీసుకోవడం వల్ల రామానుజన్ గ్రామంలో ఎలాంటి వసతులు కల్పిస్తే గ్రామం అభివృద్ధి జరుగుతుంది అన్నదానికి తోడ్పాటు జరుగుతుంది పంచాయతీ సెక్రెటరీ నాగరాజ్ గ్రామ యువకులు ఫుంజాల మహేష్ కుమార్ వడ్ల అనిల్ గొల్లపల్లి శ్రీశైలం లోకేష్ అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# రామాంజపూర్‌లో ఉన్నత్ భారత్ అభియాన్ స్కీం సర్వే



ర్యాలీ నిర్వహిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

శంషాబాద్, న్యూస్‌టుడే: ఉన్నత్ భారత్ అభియాన్ పథకంలో భాగంగా సరోజిని నాయుడు వనితా ఫార్మసీ మహా విద్యాలయ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సోమవారం శంషాబాద్ మండలం రామాంజపూర్‌లో సర్వే చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఫ్లెక్సీల రూపంలో ప్రదర్శిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యుల వివరాలను పక్కాగా నమోదు చేశారు. గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రం, పశువుల ఆసుపత్రి లేక ఇబ్బందులు పడుతున్నామని పుంజాల మహేశ్, అనిల్, శ్రీశైలం వారికి తెలిపారు.

Date : 22/10/2024 EditionName : TELANGANA ( HYDERABAD ) PageNo : 04

# రామంజాపూర్ సామాజిక పరిస్థితులపై సరోజినీ నాయుడు మహావిద్యాలయ సర్వే.

శంషాబాద్. అక్టోబర్ 21. ప్రజాసాక్షి. .



శంషాబాద్ మండలంలోని రామాంజపూర్ గ్రామంలో సరోజినీ నాయుడు వనిత ఫార్మసీ మహావిద్యాలయ (తార్నాక సికింద్రాబాద్ )కాలేజ్ విద్యార్థుల బృందం సోమవారం ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు . పద్నాలుగు మంది విద్యార్థులు ముగ్గురు ఉపాధ్యాయులు. మరో ఇద్దరు నాన్ టీచింగ్ స్టాఫ్ కలిసి రామంజపురంలోని యువకులతో కలిసి స్థానిక ప్రజల స్థితిగతులపై. వ్యవసాయ విధానాలపై. వారికి అందుతున్న మౌలిక సదుపాయాలపై వివరాలు సేకరించారు. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ ఉన్నత్ భారత్ అభియాన్ సెంట్రల్ గవర్నమెంట్ స్కీం నుంచి హౌస్ హెూల్డ్ సర్వే నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నాగరాజ్. స్థానిక నాయకుడు పుంజాల మహేష్ కుమార్. వడ్ల అనిల్. గొల్లపల్లి శ్రీశైలం. లోకేష్. అభినయ్ తదితరులు పాల్గొన్నారు

